శామీర్‌పేటలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి

కీసర మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి

ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంటాం

● సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి ● కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే మల్లారెడ్డి

శామీర్‌పేట/కీసర/ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 19: సంక్షేమ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శామీర్‌పేట మండలంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను మంగళవారం మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డితో కలిసి ఎమ్మెల్యే మల్లారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంటామన్నారు. అనంతరం శామీర్‌పేట మండలం, తూంకుంట మున్సిపాలిటీల్లో 59 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎల్లూభాయిబాబు, జడ్పీటీసీ అనిత, తహసీల్దార్ సత్యనారాయణ, వైస్ ఎంపీపీ సుజాత, సర్పంచులు, ఎంపీటీసీలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఆసరాగా కల్యాణలక్ష్మి

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సాయం నిరుపేదలకు ఎంతగానో ఆసరాగా నిలుస్తుందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తెలిపారు. కీసర మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు మంగళవారం ఎమ్మెల్యే మల్లారెడ్డి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, కీసర ఎంపీపీ మల్లారపు ఇందిరలక్ష్మీనారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, పంచాయతీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి వరం: జడ్పీ చైర్మన్

పేదింటి ఆడబిడ్డకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు వరం లాంటివని మేడ్చల్ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీలతో పాటు ఘట్‌కేసర్ మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 18 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎంపీపీ సుదర్శన్ రెడ్డిలతో కలిసి జడ్పీ చైర్మన్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీ, వైస్ ఎంపీపీ జంగమ్మ, తహసీల్దార్ కృష్ణ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పురపాలక శాఖ కమిషనర్‌కు అభినందనలు

రాష్ట్ర పురపాలక శాఖ కమిషనర్, డైరెక్టర్ హరిచందనను రాష్ట్ర కమిషనర్ల సంఘం ప్రతినిధులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషనర్ల సంఘం అధ్యక్షుడు కృష్ణమోహన్ రెడ్డి, సంఘం సెక్రటరీ, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కమిషనర్ మహమూద్ సాబేర్ అలీ, సంఘం సభ్యులు కలిసి హరిచందనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. – ఘట్‌కేసర్, డిసెంబర్ 19

ప్రతి సోమవారం ప్రజావాణి

● నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 19: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి నిర్వహించన్నునట్లు మంగళవారం నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి తెలిపారు. ఇకపై మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తామని, ప్రజలు, లబ్ధిదారులు ప్రజావాణిలో తమ అభ్యర్థనలు, ఫిర్యాదులు అందజేయాలని సూచించారు. మున్సిపల్ ప్రజలంతా ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ చంద్రారెడ్డి కోరారు.

సప్తద్వారాల ద్వారా ప్రత్యేక దర్శనం

కీసర, డిసెంబర్ 19: చీర్యాల్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఈనెల 23వ తేదీన 'వైకుంఠ ఏకాదశి' సందర్భంగా ఆలయంలో సప్తద్వారాల ద్వారా ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశామని మంగళవారం ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణగౌడ్ తెలిపారు. ప్రతి ఏడాది వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుంటారని, ఈ ఏడాది కూడా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా క్యూలైన్లు, ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఆయన వెల్లడించారు.

దేవాదాయ శాఖలో చెట్ల లీజుకు వేలం

శామీర్‌పేట, డిసెంబర్ 19: దేవాదాయ ధర్మదాయ శాఖ దేవాలయం భూమిలోని మామిడి, చింత చెట్లు లీజుకు వేలం వేయనున్నట్లు కేశవరం శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఈవో శ్రీనివాస్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ మైసయ్య మంగళవారం ఓ ప్రకటన తెలిపారు. ఈ నెల 21న దేవాలయంలో వేలం నిర్వహిస్తామని, ఆసక్తి గలవారు రూ.2 వేలు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు.

ఆదర్శ మున్సిపల్ ఏర్పాటే లక్ష్యం

● మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీతశ్రీకాంత్‌గౌడ్

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 19: ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయల కల్పనతో ఆదర్శ మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడమే లక్ష్యమని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, కమిషనర్ ఎస్.రాజమల్లయ్య, డీఈఈ చిరంజీవులు, మేనేజర్ ఏ.వెంకటేశం, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు వహీదా బేగం, రజినీ, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్19: ఘనపూర్ గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని గ్రామ సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డి తెలిపారు. మండల పరిధి ఘనపూర్ పంచాయతీ పాలకవర్గ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో కార్యదర్శి సునీత, ఉప సర్పంచ్ పరమేశ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో నిందితుడి పట్టివేత

శామీర్‌పేట, డిసెంబరు 19: జీనోవ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొల్తూర్‌కు చెందిన గుమ్మడి కమలమ్మ ఇంట్లో సోమవారం దొంగతనానికి పాల్పడిన నిందితుడిని మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని కోల్‌కతాకు చెందిన బబ్లూబీ సాయిని నిందితుడిగా గుర్తించారు. అతడి నుంచి కొంత సొమ్మును రివకరీ చేసి, రిమాండ్‌కు తరలించారు.

మహిళ అదృశ్యం

పీర్జాదిగూడ, డిసెంబర్ 19: మహిళ అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు కథనం ప్రకారం.. బోడుప్పల్ శ్రీరామనగర్ కాలనీలో నివాసం ఉంటున్న గృహిణి సాయిని జ్యోతి (53) ఈ నెల 15వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం పలుచోట్ల విచారించిన ఫలితం లేకపోవడంతో మంగళవారం మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ భూమి కబ్జా, ప్రహారీ నిర్మాణం

నా దృష్టికి రాలేదు: తహసీల్దార్

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 19: మండలంలోని అవుషాపూర్‌లో సర్వే నంబర్ 359లో 28 గుంటల ప్రభుత్వ భూమిలో కబ్జా చేసి ప్రహారీ నిర్మించి, రాత్రికి రాత్రే సున్నం వేశారు. ఈ విషయంపై స్థానిక పంచాయతీ కార్యదర్శిని ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని పాలకవర్గ సభ్యులు ఆరోపిస్తున్నారు. కాగా, ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, అవుషాపూర్‌లోని ప్రభుత్వ స్థలంలో ప్రహారీ నిర్మాణం నా దృష్టికి రాలేదని, విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకుంటానని మంగళవారం తహసీల్దార్ జి.కృష్ణ వెల్లడించారు.

'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్' ప్రారంభం

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 19: మండలంలో దివ్యానగర్‌లోని నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2023' కార్యక్రమాన్ని భారత సాంకేతిక విద్యామండలి అధ్యక్షుడు టీజీ సీతారామ్ ప్రారంభించారు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ, ఏఐసీటీఈ సంయుక్తంగా 2017 నుంచి నిర్వహిస్తున్న హ్యాకథాన్‌కు ఈ ఏడాది హార్డ్‌వేర్ ఎడిషన్‌కు నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎంపికైంది. ఐదు రోజులు జరిగే ఈ కార్యక్రమంలో ఏఐసీటీఈ అసిస్టెంట్ డైరెక్టర్ రాకేశ్‌కుమార్, ప్రతినిధి మంగ్లేకర్, కళాశాల డైరెక్టర్ దివ్య, దేశవ్యాప్తంగా ఉన్న వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్‌షిప్‌లోని అనాథ ఆశ్రమంలో 'రిలయబుల్ ట్రస్టు' ఆధ్వర్యంలో పిల్లలకు దుప్పట్లు, బియ్యం, ఇతర వస్తువులను మంగళవారం పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి పంపిణీ చేశారు. ట్రస్టు ప్రతినిధి రవి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రెడ్డ్యానాయక్, 12వ వార్డు సంస్కృతి టౌన్‌షిప్ కౌన్సిలర్ బి.హరిప్రసాద్‌రావు పాల్గొన్నారు. – ఘట్‌కేసర్, డిసెంబర్19

విద్యార్థులు 'ఆంధ్రప్రెన్యూర్లు'గా ఎదగాలి

మేడ్చల్, డిసెంబరు 19: విద్యార్థులు 'ఆంధ్రప్రెన్యూర్లు'గా ఎదగాలని మల్లారెడ్డి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ శాలినీ, కేరన్‌గ్రో సీఈవో డాక్టర్ మేఘనా కంబం, మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవీలత అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఈ సమ్మిట్ సదస్సు జరిగింది. కార్యక్రమంలో ఆడిట్‌వన్ సీటీవో తోట రాజశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి హ్యాకథాన్

సమాజంలోని సమస్యల పరిష్కారానికి హ్యాకథాన్‌లు దోహదం చేస్తాయని జగిత్యాల జేఎన్‌టీయూహెచ్ ప్రొఫెసర్ డాక్టర్ విశ్వనాథ్ రాజు అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్‌లో మంగళవారం అమెజాన్ వెబ్ సర్వీసెస్(ఏడబ్ల్యూఎస్)పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్, డేటా సైన్స్ హెచ్‌వోడీ బ్రిట్టో, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.